సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

డిజిటల్

గురువారం, జూన్ 27, 2024

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో

# జాప్యమెందుకు?




### అధికారులను నిలదీసిన హైకోర్టు

తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) : కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం ఎందుకు చేస్తున్నారని అధికారులను హైకోర్టు నిలదీసింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంచకుండా తనను అధికారులు అడ్డుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆరోపించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలతోనే అధికారులు చెక్కులు పంపిణీ చేయకుండా ఆపుతున్నారని ఆరోపిస్తూ హైకోర్టులో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. ఈ నెల 27 వరకు చెక్కులు పంపిణీ చేయకుంటే బౌన్స్ అయ్యే ప్రమాదం ఉందని, త్వరగా పంచడానికి అనుమతులు ఇప్పించాలని కౌశిక్ రెడ్డి కోర్టును అభ్యర్థించారు. దీనిపై చెక్కులను పంపిణీ చేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారని అధికారులను కోర్టు ప్రశ్నించింది. చెక్కుల పంపిణీలో ఎందుకు జాప్యం జరుగుతోందో చెప్పాలని అధికారులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.



## డ్రగ్స్‌తో కుటుంబాలు

# ఛిన్నాభిన్నం

2 లో

## మంత్రి సీతక్క



సామాన్యుడి ఆయుధం
తెలంగాణ ప్రభ

WANTED

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయ గలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి 'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక' ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి

సెల్: 99854 44342

సామాన్యుడి ఆయుధం తెలంగాణ ప్రభ

# డ్రగ్స్‌తో కుటుంబాలు చిన్నాభిన్నం

## మంత్రి సీతక్క

**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** మాదక ద్రవ్యాల కారణంగా ఎన్నో కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని మంత్రి సీతక్క ఆందోళన వ్యక్తం చేశారు. గంజాయి జాడ్యం గ్రామాలకు విస్తరించిందని, యువత ఈ మహమ్మారి బారిన పడుతుండటంతో కుటుంబాలు చితికిపోతున్నాయని అన్నారు. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే సమాజంలో తలెత్తుకుని తిరగలేరని, మానసిక కుంగుబాటుతో పాటు అచేతనంగా మిగిలిపోతారని ఆమె చెప్పారు. ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న మాదకద్రవ్యాల మాఫియా కోట్లాది రూపాయలను కొల్లగొడుతుందని అన్నారు. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దురాలవాటు – అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో హైదరాబాద్ శిల్పకళా వేదికలో అవగాహన కార్యక్రమం నిర్వహించింది. దీనిలో ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా నటుడు చిరంజీవి సందేశంతో కూడిన యాంటీ డ్రగ్స్ అవేర్ నెస్ థియేట్రికల్ అడ్వటైజ్ మెంట్ వీడియోను వారు విడుదల చేశారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మైనర్ బాలికలపై అత్యాచారాలకు పాల్పడుతున్న ఘటనల్లో డ్రగ్స్ లేదా గంజాయి కారణం అవుతోందని తెలిపారు. యవత పబ్ కల్చరు అలవాటు పడకుండా తల్లిదండ్రులు పెట్టుకున్న కలలను నిజం చేయాలని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తొలిరోజు నుంచే డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపుతున్న విషయాన్ని ఆమె గుర్తు చేశారు. రైతులు, మహిళలు, యువజన సంఘాలు డ్రగ్స్ మహమ్మారిపై పోరాడాలని ఆమె పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలు సరఫరా చేస్తున్న, వాటికి అలవాటు పడ్డవారి సమాచారాన్ని పోలీసులకు చెరవేయాలని ఆమె సూచించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. డ్రగ్స్ సైలెంట్ కిల్లర్ లాంటివని అన్నారు. కొందరు డ్రగ్స్ మహమ్మారి ఊబిలో చిక్కుకొని ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. మూడు నెలల్లోనే రెండు సార్లు ముఖ్యమంత్రి దీనిపై సమీక్ష చేశారని ఆయన చెప్పారు. డ్రగ్స్ రవాణా, సరఫరా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.










# 7న దండోరా రజతోత్సవాలు

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద హైదరాబాదులోని రవీంద్రకళా భారతిలో టీఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దండోరా రజతోత్సవాలను జులై 7న విజయవంతం చేయాలని ఉమ్మడి మండలాల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుల వారి ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర కోర్ కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 సంవత్సరాలు కావస్తున్న శుభ సందర్భంగా హైదరాబాద్ లోని రవీంద్రకళా భారతిలో దండోరా రథోత్సవాలను ఘనంగా నిర్వహించడంతోపాటు పుట్టినరోజు పండుగను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పండుగను ఎమ్మార్పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఉమ్మడి మండలాల నాయకులకు, ఆయా గ్రామాల అధ్యక్షులకు కోరారు. కరపత్రాలు ఆవిష్కరించిన కార్యక్రమంలో పాల్గొన్నవారు జిల్లా ఉపాధ్యక్షులు దేగం సాయిలు, బాన్సువాడ డివిజన్ ఇంచార్జ్ నాగేశం, కోటగిరి, పోతంగల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గోపు సాయిలు, జ్ఞానేశ్వర్, బోర్ర సాయన్న,కన్నం శ్రీనివాస్, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# మొక్కలు నాటాలి

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** జగిత్యాల జిల్లా కోవెల పట్టణంలో డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (జూన్ 23) – జయంతి (జూలై 6) సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో భాగంగా 'ఏక్ పెడ్ మా కే నామ్' (తల్లి పేరుతో ఒక మొక్క) కార్యక్రమం పురస్కరించుకొని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బింగి వెంకటేష్ ఆధ్వర్యంలో కోరుట్ల పట్టణంలోని B E D కాలేజ్ దగ్గర రోడ్డు ప్రక్కన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా పర్యావరణాన్ని రక్షించడానికి తమవంతుగా ఒక మొక్క నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేని మహేష్ కౌన్సిలర్లు మడవేని నరేష్, పెండం గణేష్ పట్టణ ప్రధాన కార్యదర్శిలు చెట్లపెల్లి సాగర్, ఇట్యాల నవీన్ ఉపాధ్యక్షులు ఎర్ర రాజేందర్,గుద్దేటి రాజేందర్,ఒళ్ళోజి నగేష్, చేట్పల్లి ఓం ప్రకాష్, చంద్ పాషా, దుర్గా ప్రసాద్, శ్యామ్, తోట నరేష్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.




## విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన ర్యాలీ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు పాఠశాల నుండి బస్టాండ్ లోని అంబేద్కర్ చౌరస్తా వరకు డ్రగ్స్‌పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎస్సై సందీప్ మాట్లాడుతూ.. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. డ్రగ్స గంజాయి ఆల్కహాలు సిగరెట్ గుట్కాలను అలవాటు చేసుకోవడం వలన విద్యార్థుల జీవితలు నాశనం అవుతయని విద్యార్థులకు అవగాహన కలిగించారు. విద్యార్థులు విద్యపై శ్రద్ధ వహించి ఉన్నతమైన చదువును ఆభ్యసించి తల్లి దండ్రుల కోరికలను నెరవేర్చాలన్నారు. ఈ అవగాహన ర్యాలీలో పాల్గొన్నవారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఏ.ఎస్.ఐ. శ్రీనివాస్ గౌడ్ ,పాఠశాల ఉపాధ్యాయులు మల్లికార్జున్, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలల బంద్ విజయవంతం

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల పట్టణంలో విద్యా సంస్థల బంద్ విజయవంతం అయిందని ఏబీవీపీ కోరుట్ల నగర కార్యదర్శి మాడవేని పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. గత ప్రభుత్వాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నాయో అవే సమస్యలు ఇంకా ఉన్నాయన్నారు. విద్యాశాఖ మంత్రి స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగసాగర్, నితీష్ కుమార్, లవన్, మాసం వినయ్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గంజాయిపై అవగాహన

**తెలంగాణ ప్రభ (కోరుట్ల) :** కోరుట్ల పట్టణంలోని రామకృష్ణ జూనియర్ కళాశాలలో కోరుట్ల ఎస్ఐ కిరణ్ కుమార్ విద్యార్థులకు గంజాయి పై అవగాహన సదస్సు నిర్వహిస్తూ, డ్రగ్స్ వాడడం వల్ల వ్యక్తి నియంత్రణ కోల్పోయి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేయడానికి అవకాశం ఉంటుంది, కావున ప్రతి వ్యక్తి గంజాయి వాడకుండా మరియు అరికట్టడానికి అవసరమైన చర్యలను తెలియజేస్తూ, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల డైరెక్టర్ హరిప్రియ అంజయ్య గౌడ్, కళాశాల ప్రిన్సిపాల్ సకినాల రాజు, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బంది కలుగొద్దు

- జులై 5 లోగా బోనాల జాతర పనులు పూర్తి చేయాలి
- సకాలంలో పనులు చేయని అధికారులపై చర్యలు
- దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ




**తెలంగాణ ప్రభ,(హైదరాబాద్)** : బోనాల పండుగ సందర్భంగా అమ్మవార్ల దర్శనార్థం వచ్చే భక్తులకు ఏ చిన్న ఇబ్బంది కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో వ్యవహరిస్తూ పకడ్బందీ చర్యలు చేపట్టాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు ప్రభుత్వ నిర్దేశాలను తూచ తప్పకుండా పాటిస్తూ, ఆషాఢ మాస బోనాలను విజయవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఆషాడ బోనాల జాతర నిర్వహణ ఏర్పాట్ల పై బుధవారం బేగంపేట హరిత ప్లాజాలో మంత్రి కొండా సురేఖ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో హైదరాబాద్ ఇన్ చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి , ఎమ్మెల్సీ ఎం.ఎస్. ప్రభాకర్, డిజిపి రవి గుప్తా, దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి వాణి ప్రసాద్, దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంత రావు, జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, ఆలయాల కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. బోనాల పండుగ నిర్వహణలో జిహెచ్ఎంసిది కీలక పాత్ర అని అన్నారు. శానిటేషన్, ఫాగింగ్, పార్కింగ్ స్థలాలు, రోడ్ల నిర్వహణ, మహిళలకు ప్రత్యేక టాయిలెట్ల ఏర్పాటు వంటి ఎన్నో కార్యక్రమాలను జిహెచ్ఎంసి ప్రణాళికాబద్ధంగా సమన్వయం చేసుకుంటు సాగాల్సి ఉందని అన్నారు. హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్బి దేవాలయాలకు వచ్చే భక్తులకు స్వచ్ఛమైన తాగునీరు సప్లై చేయడంతో పాటు మురుగనీటి నిర్వహణలో శ్రద్ధను కనబరచాలని మంత్రి సూచించారు. భక్తులు వరుసక్రమంలో దైవ దర్శనం చేసుకునేలా, వరుసలను అతిక్రమించకుండా తగిన ఎత్తులో బారికేడ్లను ఏర్పాటు చేయాలని మార్గనిర్దేశనం చేశారు. అత్యవసర ద్వారాల వద్ద వాలంటీర్లను పెట్టాలని సూచించారు. పోలీస్ శాఖ బాంబు స్క్వాడ్ లతో నిరంతరం చెకింగ్ లు చేస్తూ, మఫ్టీ పోలీసులతో నిరంతర నిఘాను చేపడుతూ, లా అండ్ ఆర్డర్ ను పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు. విద్యుత్తు సరఫరాలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అనుక్షణం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అగ్నిమాపక శాఖ తమ సిబ్బందితో పాటు వాలంటీర్లను ఎంపిక చేసుకుని వారికి తగిన శిక్షణనిచ్చి దేవాలయాల వద్ద వార సేవలను వినియోగించుకోవాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. ఆరోగ్య శాఖ అత్యవసర పరిస్థితుల్లో సిపిఆర్ నిచ్చేలా దేవాలయవాల వద్ద సేవలందిస్తున్న ఇతర శాఖల సిబ్బందికి శిక్షణనివ్వాలని మంత్రి సూచించారు. వృద్ధులు, వికలాంగులకు దైవదర్శనం కల్పించేందుకు బ్యాటరీ వాహనాలను వినియోగించాలని అధికారులను ఆదేశించారు. దేవాలయాలు, బస్ స్టాప్ లలో పాలిచ్చే తల్లులకు ఇబ్బందులు కలగకుండా లాక్టేషన్ గదులను తప్పక ఏర్పాటు చేయాలని మంత్రి తెలిపారు. దూర ప్రాంతాల నుంచి ప్రయాణాలు చేసి వచ్చి, దైవదర్శనం కోసం లైన్లో వేచి ఉండాల్సిన పరిస్థితుల నేపథ్యంలో చిన్నపిల్లలు అలసిపోకుండా వారికీ బాలామృతం వంటి పోషకాహారన్ని అందిచేందుకుగాను అంగన్వాడీ ఉద్యోగులకు బాధ్యతలు అప్పగించాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. వాలంటీర్లను భక్తులు సులభంగా గుర్తు పట్టేందుకు వీలుగా వారికి డ్రెస్ కోడ్ ను కేటాయించాలని అన్నారు.

**భక్తి ప్రసాల కోసం ప్రత్యేక ఛానెల్**

తెలంగాణ దేవాదాయశాఖ ఆధ్యాత్మిక, భక్తి సంబంధమైన ప్రసారాలకై ప్రత్యేకంగా ఛానెల్ ను తెచ్చే దిశగా ప్రయత్నాలు చేయాలని మంత్రి సురేఖ దేవాదాయ శాఖను ఆదేశించారు. ఆషాడ బోనాల జాతరను గ్రంథస్తం చేయడంతో పాటు డాక్యుమెంటరీని రూపొందించాలని సూచించారు. సినిమా థియేటర్స్ లో బోనాల జాతర పై అడ్వర్టైస్ మెంట్ లను ప్రసారం చేసే దిశగా సినీ పరిశ్రమతో చర్చించాలని అన్నారు. బోనాల నేపథ్యంలో హైదరాబాద్ మెట్రో అదనపు సర్వీసులను నడపడంతో పాటు, రాత్రి సమయాన్ని పొడిగించాలని సూచించారు. అమ్మవారి ఘటం ఊరేగింపు నిమిత్తం కర్నాటక నుంచి తెప్పిస్తున్న ఏనుగు (రూపవతి) రవాణా ఎంతవరకు వచ్చిందని మంత్రి ఆరా తీశారు. జాతరలో వినియోగించుకునే సమయంలో ఏనుగును ప్రశాంతంగా వుంచాలని, తగిన విశ్రాంతినివ్వాలని అటవీశాఖ అధికారులకు మంత్రి సురేఖ సూచించారు.

**ఢిల్లీ తెలంగాణ భవన్ లోనూ బోనాల ఉత్సవాలు**


దేశరాజధాని న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ లోనూ, అమెరికా, కెనడా, యుకె, ఆస్ట్రేలియాల్లో జరుగుతున్న బోనాల జాతర ఉత్సవాల గురించి మంత్రి సురేఖ అధికారుల నుంచి సమాచారాన్ని సేకరించారు. తనతో పాటు మహిళా అధికారులు ఈ బోనాల ఉత్సవాల్లో పాల్గొనే అవకాశాలను పరిశీలించాలని మంత్రి సురేఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ఫ్రీ బస్సు సౌకర్యాన్ని ప్రస్తావిస్తూ ఫ్రీ బస్సు పథకంతో మగాళ్ళకు బస్సుల్లో సీట్లే దొరకటం లేదు, ఇక విమానాలను కూడా విడిచిపెట్టరా అని నవ్వుతూ ప్రశ్నించారు. దీంతో మంత్రి సురేఖ తగ్గేదే లే అనడంతో సమావేశంలో నవ్వులు విరబూశాయి. మహిళలు తమ ప్రతిభాపాటవాలను చాటుతూ అంతర్జాతీయంగా సత్తా చాటుతున్నారని, రాబోయేది మహిళల రాజ్యమేనని ఈ సందర్భంగా మంత్రి సురేఖ సమావేశాన్ని ఉద్దేశించి అన్నారు.

# దోషులను శిక్షించాలి

**మున్సిపల్ కార్యాలయంలో ఎదుట సీపీఐ, బీడీ కార్మికుల ధర్నా**

**తెలంగాణ ప్రభ (కోరుట్ల)** : బీడీ కార్మిక సంఘానికి చెందిన ఖాళీ స్థలంలో మున్సిపల్ సిబ్బందితో బేస్మెంట్ గోడను కూల్చిన అవార్డు కౌన్సిలర్ పై చట్టరీత్యా తగు చర్యలు తీసుకోవాలని సిపిఐ నేతలు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఐ, బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేసి కోరుట్ల సబ్ కలెక్టర్ కు, మున్సిపల్ కమిషనర్ తిరుపతికి వినతి పత్రం అందజేశారు. అనంతరం సీపీఐ నేతలు మాట్లాడుతూ 1976 సంవత్సరంలో సీపీఐ నేత బీడీ కార్మిక సంఘం జాతీయ నాయకుడు ఆధ్వర్యంలో సర్వేనెంబర్ 1571 కోరుట్ల లో ఏడు గుంటల స్థలాన్ని పార్టీ ప్రజా కార్మిక సంఘాల అవసరాల నిమిత్తం ఖరీద్ చేశారన్నారు. ఆ స్థలం ఇప్పటివరకు పార్టీ ఆధీనంలో ఉందన్నారు. అక్కడ పార్టీ జెండా గద్దె నిర్మించి మేడే కార్మిక ఉత్సవాలు కార్యక్రమాలు జరుపుతున్నామన్నారు. ఆ స్థలము అన్యాక్రాంతం అవుతున్న దృష్ట్యా స్థలాన్ని కాపాడేందుకు పడమర రోడ్డు దక్షిణ రోడ్డు కీరువైపులా సిమెంటు రోడ్డు డ్రైనేజీ వెనుక ఆనుకొని ఉన్న సొంత స్థలంలో తాత్కాలికంగా బండరాయితో బేస్మెంట్ నిర్మించడం జరిగింది. ఈ విషయం స్థానిక మున్సిపల్ కమిషనర్ కు కూడా పూర్తి వివరాలు తెలపడం జరిగింది. ఈనెల 24 జూన్ 20 24 సోమవారం ఎలాంటి నోటీసు లేకుండా పార్టీ నేతలను సంప్రదించకుండా ఆ వార్డు కౌన్సిలర్ తప్పుడు సమాచారంతో మున్సిపల్ సిబ్బంది కూల్చివేసినట్లు ఆరోపించారు. తప్పుడు సమాచారం ఇచ్చిన వార్డు కౌన్సిలర్ ప్తే, మున్సిపల్ సిబ్బందిపై చర్యలు తీసుకొవాలన్నారు. జరిగినదానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వెన్న సురేష్, చెన్న విశ్వనాథం, ములుగురి హనుమంతు, బీడీ కార్మిక సంఘం జిల్లా నేతలు సుతారి రాములు, శ్రీగాద దేవదాస్, వెన్న మహేష్, ఉస్మాన్ బీడీ కార్మికులు పాల్గొన్నారు.





# కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

**తెలంగాణ ప్రభ (కోరుట్ల)** : కోరుట్ల నియోజకవర్గం లోని ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా, వర్షకొండ, కోమటి కొండాపూర్, ఏర్దండి, మూల రాంపూర్, భర్తీపూర్, వేములకుర్తి, తిమ్మాపూర్, గోధుర్, ఇబ్రహీంపట్నం, కోజన్ కొత్తూర్ గ్రామాలలో మొత్తం రూ.28,03,248 విలువ గల 28 కల్యాణ లక్ష్మి చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు జడ్పిటిసి కంఠం భారతి రమేష్,ఎంపీపీ జాజాల భీమేశ్వరి జగన్,వైస్ ఎంపీపీ నోముల లక్ష్మారెడ్డి,మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి, నాయకులు నేమూరి సత్యనారాయణ, జె.డి సుమన్,ఎలేటి చిన్నారెడ్డి మాజి సర్పంచులు, ఎంపీటీసీలు,బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# మైనార్టీ పాఠశాలలో బ్యాక్ లాగ్ ప్రవేశాలకు లక్కీ డ్రా

**తెలంగాణ ప్రభ (కోటగిరి)** : కోటగిరి మైనార్టీ పాఠశాలలో బ్యాక్ లాగ్ ప్రవేశాలకు 5వ తరగతిలో ఓసి కేటగిరిలో 2 సీట్లు, ఆరవ తరగతిలో ఓసి కేటగిరీలో 2 సీట్లు ,7వ. తరగతిలో ఎస్.సి. కేటగిరిలో 1 సీటు, ఓసి కేటగిరిలో 1సిటు, 8వ తరగతిలో ఓసి కేటగిరీలో 2 సీట్ల ఖాళీలు ఉన్నందున వీటన్నిటికీ లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయబడుతయన్నారు. 9వ తరగతి, 10వ. తరగతి బ్యాక్ లాక్ ప్రవేశాలకు పరీక్ష ద్వారా ఎంపిక చేయబడుతయని మైనార్టీ పాఠశాల ప్రిన్సిపాల్ బసీరుద్దీన్, అమృతం శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 28 తేదీన, 2024 సంవత్సరం శుక్రవారం నాడు లక్కీ డిప్ తీయడం జరుగుతుందని ఒక ప్రకటనలో పాత్రికేయులతో తెలిపారు.

తెలంగాణ ప్రభ



# హీత్రూ విమానాశ్రయం అంత చెత్తది మరొకటి లేదు

## నటి అదితీరావు హైదరి మండిపాటు

యూకేలోని హీత్రూ విమానాశ్రయంలో తనకు ఎదురైన చేదు అనుభవాన్ని నటి అదితీరావు హైదరి తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో పంచుకున్నారు. తన లగేజీ మాయమైందని, దానికోసం గంటల తరబడి విమానాశ్రయంలో ఎదురుచూస్తూ కూర్చోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను అడిగితేనేమో వారు చేతులెత్తేశారని, సంబంధిత ఎయిర్‌లైన్‌ను సంప్రదించమన్నారని పేర్కొన్నారు. ఇంత చెత్త ఎయిర్‌పోర్టును తానెప్పుడూ చూడలేదంటూ తన అసహనాన్ని వ్యక్తం చేశారు. నటుడు సిద్ధార్థ్‌తో త్వరలో పెళ్లిపీటలు ఎక్కబోతున్న అదితి ఇటీవల సంజయ్‌లీలా బన్సాలీ దర్శకత్వంలో రూపొందిన వెబ్‌సిరీస్ 'హీరామండి'లో కనిపించారు. ఇందులో ఆమె నటించిన 'బిబోజాన్' పాత్రకు విమర్శకులు సైతం ప్రశంసలు కురిపించారు. ప్రస్తుతం 'గాంధీటాక్స్', 'లయోనెస్' వంటి సినిమాల్లో నటిస్తున్నారు.

